క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

కూసుమంచి: పాలేరు నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రూ.125 కోట్లు మంజూరి చేయించినందుకు గురువారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని నియోజకవర్గ నాయకులు సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌దే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ ఇంటూరి శేఖర్, జెడ్పీటీసీ వరప్రసాద్, ఖమ్మంరూరల్, నేలకొండపల్లి మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవ ముగింపు వేడుకలకు ఎంపీపీ

తిరుమలాయపాలెం: స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలకు ఎంపీపీ బోడ మంగీలాల్‌కి గురువారం సీఎంఓ నుంచి ఆహ్వానం అందింది. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించే వేడుకలకు ఆహ్వానం అందడంపై ఎంపీపీ మంగీలాల్ సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

గద్దర్ ఆశయాల సాధనకు ఉద్యమించాలి



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాల సాధనకు ఉద్యమించాలని సామాజిక అధ్యయన వేదిక బాధ్యులు కాకి భాస్కర్ పిలుపునిచ్చారు. మండలంలోని బైరవునిపల్లిలో గురువారం జానపద గాయకుడు పెద్దపాక విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గద్దర్ యాది సభ నిర్వహించారు. కళాకారులు ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దపాక గురవమ్మ, ఎంపీటీసీ మరికంటి ఉమారాణి, అంబేడ్కర్ ఐడియాలజిస్ట్‌లు చిర్రా రవి, పెద్దపాక వెంకటేశ్వరరావు, ఆనందరావు, దేవిరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న అభిమానులు

ఖమ్మంగాంధీచౌక్: సినీ నటుడు మహేష్‌బాబు తనయుడు గౌతమ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం నగరంలోని సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని బోనకల్ రోడ్డులోని శ్రీరామహిల్స్‌లో ఉన్న దుర్గా భవాని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంఘం ప్రతినిధులు రంగారావు, బాలు, సంపత్, గురుమూర్తి, సుధాకర్, వీరబాబు, నరసింహారావు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఖుషి
వినోద	జైలర్
సాయిరాం	బెదురులంక 2012
ఆదిత్య	ఖుషి
శ్రీనివాస	ఖుషి
సుందర్	ఖుషి

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	5
వంకాయ	36		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	26	చుక్కకూర	4
బీర	36		20
దొండ	26	తోటకూర	5
పొట్లకాయ	30		20
చిక్కుడు	46	గోంగూర	4
గోరుచిక్కుడు	36		20
క్యాబేజీ	20	మెంతికూర	4
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	40		20

-ఖమ్మం వ్యవసాయం

నీకిదే రక్షా..



ఖమ్మం స్పోర్ట్స్: రాఖీలు కడుతున్న మహిళా వాకర్స్



ఖమ్మంగాంధీచౌక్: అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

రాఖీపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రక్షాబంధన్ కట్టారు. సోదరీలను ఆశీర్వదించి, కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మహిళలు రాఖీలు కట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో నాయకులకు రాఖీలు కడుతున్న మేయర్ నీరజ, మహిళలు



పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



ఖమ్మం ఆర్డీవో కిషన్‌రావుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



బుర్హాన్‌పురంలో..



కూసుమంచి: కస్తూర్బాలో..



తిరుమలాయపాలెంలో..



ఖమ్మంఅర్బన్: బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో..



ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణకు రాఖీ కడుతున్న మహిళ



నేలకొండపల్లిలో..



వైఎస్సార్‌టీపీ నాయకులు తుమ్మా అప్పిరెడ్డికి..



ఖమ్మం సహకారనగర్: స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో..



న్యూవిజన్‌లో రాఖీ వేడుకలు..



సర్వజ్ఞ పాఠశాలలో..

జెడ్పీలో నిలిచిన విద్యుత్ సరఫరా



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: జిల్లా పరిషత్ ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ బుధవారం రాత్రి కాలిపోయింది. దీంతో గురువారం మధ్యాహ్నం వరకు జెడ్పీ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్పటివరకు వివిధ విభాగాల్లో సేవలకు అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం రెండు గంటల సమయాన కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి సరఫరా పునరుద్ధరించారు.

తుమ్మలను కలిసిన అభిమానులు

నేలకొండపల్లి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నేలకొండపల్లి అభిమానులు, అనుచరులు గురువారం గండుగులపల్లిలో కలిశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వెళ్లి కలిశారు. పాలేరు లో పోటీ చేయాలని కోరారు. కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఎనికె జానకిరామయ్య, నాయకులు వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మినర్సయ్య, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, మైశా శంకర్, గుడిపాటి ముక్కంటి, ముత్తినేని వీరయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, ఉండమోదుగుల



తుమ్మలతో నాయకులు

వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో నూలు పౌర్ణమి



నూలు పౌర్ణమి వేడుకల్లో పద్మశాలీలు

ఖమ్మంగాంధీచౌక్: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఖమ్మం నగరంలోని ప్రభాత్ టాకీస్ రోడ్‌లో ఉన్న రామాలయంలో జిల్లా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం నూలు పౌర్ణమి(రక్షాబంధన్) వేడుక జరిగింది. ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రీ దేవి వేద మంత్రోచ్చరణ నడుమ నూతన జంధ్యాలను పురుషులు స్వీకరించారు. పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కమర్తపు మురళి, సంఘం ప్రతినిధులు చిలకమర్రి శ్రీనివాసబాబు, పెండెం జనార్దన్, పులిపాటి సంపత్‌కుమార్, చందా వీరభద్రం, రచ్చ శ్రీనివాస్, పారుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరంలోని పుట్టకోట రోడ్డు, రఘునాథపాలెం మండల కేంద్రంలో ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రోడ్డు విస్తరణకు సుడా నిధుల నుంచి రూ.14కోట్ల 40 లక్షలు కేటాయించారు. ఇటీవల ఆపనులకు రఘునాథపాలెం వద్ద మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఆ పనులను గురువారం కమిషనర్ ఆదర్శ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రమైన రఘునాథపాలెంలోని సుడా పార్కును పరిశీలించి పార్కులో పెరిగినటువంటి పిచ్చి మొక్కల్ని తొలగించి మొక్కలు అన్నిటినీ సంరక్షించాలని ఆదేశించారు. పార్క్ మెయింటినెన్స్ సక్రమంగా చేయాలని సెలవుల్లో స్కూల్ పిల్లలు వచ్చి ఆడుకునే విధంగా



సూచనలు చేస్తున్న కమిషనర్, సుడా చైర్మన్

చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రామకృష్ణ, ఇతర అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఈఈ శ్యాంప్రసాద్, ఏఈ విశ్వనాథం, రావూరి సైదబాబు తదితరులు ఉన్నారు.

తపాలా శాఖలో ఆదర్శం 'జింజిరాల'

ఖమ్మంగాంధీచౌక్: తపాలా శాఖలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన జింజిరాల వెంకట్రాములు ఆదర్శంగా నిలిచారని ఖమ్మం డివిజన్ పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ బి.రవికుమార్ వెల్లడించారు. నలభై ఏళ్లుగా తపాలా శాఖలో పనిచేస్తూ ఖమ్మం డివిజన్ కార్యాలయంలో సబ్ పోస్టు మాస్టర్ హోదాలో ఆయన గురువారం ఉద్యోగ విరమణ చేయగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం సుబ్లేడుకు చెందిన వెంకట్రాములు సమర్థవంతంగా విధులు నిర్వర్తించడమే కాక ఉద్యోగుల సంఘం ప్రతినిధిగా కొనసాగారని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ హర్షా



వెంకట్రాములు దంపతులను సన్మానిస్తున్న తపాలా అధికారులు

శర్మ, ఖమ్మం హెడ్ పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ కె.కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూరగాయలు కింద పోసి ఆందోళన



ఆందోళన తెలుపుతున్న వ్యాపారులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతంలోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో వ్యాపారులు బుధవారం రాత్రి ఆందోళనకు దిగారు. వినియోగదారులు తమ వద్దకు రాకుండా గేటు వద్ద బండ్లు పెట్టి కొందరు విక్రయాలు జరుపుతున్నారనంటూ మహిళలు ఆరోపించారు. దీంతో తాము నష్టపోతున్నామంటూ కూరగాయలు కింద పోసి ఆందోళన చేపట్టారు. అనర్హులను ఇక్కడ నుంచి పంపేయాలని, లేదంటే ఆవరణలో విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కేఎంసీ అధికారులను కోరారు. ఈమేరకు గురువారం రోడ్డుపై తోపుడు బండ్లు పెట్టి విక్రయిస్తున్న పలువురు వీధి వ్యాపారులను కేఎంసీ సిబ్బంది వీధి వ్యాపారుల ప్రాంగణానికి తరలించారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహసీల్దార్ ఎస్.శ్వేత సూచించారు. మండలంలోని చెరువుమాధారంలో గురువారం ఓటు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని పలువురు ఓటర్ల ను కలిసి ఓటరు జాబితాను ప్రతీ ఒక్కరూ చూసుకోవాలని, పేర్లు ఉన్నాయో లేదా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌వో ల వద్ద మార్పులు, చేర్పులు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుందర్



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్వేత

సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, బూత్ లెవల్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

ఖమ్మంరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీసీఎంబీ, బీఐటీఎం అనే సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ వ్యాన్ గురువారం మండలంలోని మద్దులపల్లి శివారు కోదాడ క్రాస్‌రోడ్డులో గల గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వద్దకు చేరింది. ఈ మేరకు కళాశాల విద్యార్థినిలు మొబైల్ ఎగ్జిబిషన్ తిలకించి కొత్త విషయాలను గ్రహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

విద్యార్థి ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: తమ పాఠశాలకు చెందిన ఆరు సంవత్సరాల విద్యార్థి వేద ఆర్యన్ 'కలాం వరల్డ్ రికార్డు' సంస్థ నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రపంచ రికార్డు సాధించినట్లు విన్‌ఫీల్డ్ పాఠశాల



విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

యజమాన్యం పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్‌కుమార్, గద్దె పుల్లారావులు తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో విద్యార్థిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేద్య ఆర్యన్ దేశంలోని వివిధ రాష్ట్రాల పేర్లు, వాటి మాతృభాషల పేర్లను 29 సెకన్లలో చెప్పి రికార్డు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల సందడి

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్ల గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామంలో బొడ్రాయి వద్ద పూజలు చేసి ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి పూజలు చేసి బోనాలతో మొక్కులు చెల్లించారు.



మొక్కులు చెల్లించడానికి వెళ్తున్న మహిళలు

జనావాసాల మధ్యే ఫ్యాక్టరీ

ఫర్నిచర్ తయారీ శబ్దాలు, రంగుల వాసనతో ఇక్కట్లు

- రాత్రివేళ నిద్ర ఉండడం లేదని స్థానికుల ఆవేదన
- కేఎంసీలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో జనావాసాల మధ్య ప్రజలకు ఇబ్బందికరమైన పరిశ్రమలను నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. నగరంలోని ప్రశాంతినగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే ఫర్నిచర్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. నివాస ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుమ్ముతో పాటు పెయింట్ వాసనను భరించలేకపోతున్నారు. ఆరునెలలుగా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పలుమార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా.. కనీసం కన్నెత్తి చూడటం లేదని, క్షేత్రస్థాయి సిబ్బంది స్థానికుల సమస్యలను పట్టించుకోకుండా యజమానులకే వంతపాడుతున్నారన్న ఆరోపణలున్నాయి.



అనుమతులు లేకుండానే..

నగరంలోని ప్రశాంతినగర్‌లో నిర్వహిస్తున్న ఉడ్ ఫ్యాక్టరీకి ఎలాంటి అనుమతులు లేవు. గత కొన్నేళ్లుగా పరిశ్రమతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయగా.. క్షేత్రస్థాయి సిబ్బందిని అక్కడికి పంపించినట్లు తెలిసింది. అయితే సిబ్బంది యజమానుల వద్ద తాయిలాలు తీసుకుని వారికి అనుకూలంగా నివేదికలు ఇచ్చారని, దీంతో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫ్యాక్టరీని అక్కడి నుంచి తీసేయడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. అయితే స్థానికులు కొందరు ఆ పరిశ్రమకు అనుమతులున్నాయా..? నివాసాల మధ్య ఇలాంటి పరిశ్రమలు నిర్వహించొచ్చా..? అంటూ కేఎంసీ కమిషనర్‌ను ఆర్‌టీఏ ద్వారా సమాచారం కోరగా.. ఈ ఏడాది మేలో అధికారులు ఆ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. అయితే అనుమతులు లేకుండా ఇంత కాలంగా పరిశ్రమను నడిపిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభిని వివరణ కోరగా.. 'అనుమతులు లేకుండా పరిశ్రమలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి ఫ్యాక్టరీలు జనావాసాల మధ్య నిర్వహించొద్దని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

అనారోగ్య సమస్యలు..

జనావాసాల మధ్య ఉడ్ ఫ్యాక్టరీ నిర్వహిస్తుండటంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ పరిశ్రమ నుంచి వచ్చే రంగుల వాసనతో తలనొప్పి, ఇతర సమస్యలు వస్తున్నాయని, దీనివల్ల తమ పనులను కూడా సక్రమంగా చేసుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఇక మిల్లు నుంచి వచ్చే శబ్దాలతో రాత్రి వేళ నిద్ర పోయే పరిస్థితి లేదని, ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని సమస్యలు ఎదురవుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరితే తిరిగి ఫిర్యాదుదారులనే బెదిరిస్తున్నట్లు సమాచారం.